





# ఊపిరి

వడ్డెర చండీదాస్ కథ

ఇం ్రీమన్న నలుగురూ యీవేళ మధ్యాహ్నం భోజనానికి వస్తున్న వాని రచనలను అభిమానించిన వాళ్ళే. ఈ రచయిత రూపు, వేష, భాషా, అభిరుచులు యింకా యెన్నో తెలుసుకోవాలన్న ఆతృత రవి యూనివర్సిటీకి, సుజాత కాలేజీకి, గోవిందరావు ఆఫీసుకు గైర్ హాజరయ్యారు. ఉదయం నించి యెవరేమి అడుగుదామని ఆలోచిస్తునే వున్నారు. ప్రశ్నలో ప్రత్యేకత లేకపోతే, యీ అపూర్వమైన అతిథి యెదరగా నవ్వులపాలు కావచ్చు కదా!

అతను సాధారణంగా యెవరింటికీ వెళ్ళడు. వెళ్ళినా భోజనం చెయ్యడన్నారు. మరి మీరలా అతన్ని ఒప్పించగలిగారని" అలివేలు అడిగితే –

"ఏ రచయిత చెప్పిన జీవిత సత్యాలు ఆ రచయిత జీవితం నించేపుట్టా యంటారు కదా! మీ రచనలు తెలుసు. జీవితం తెలియదు అన్నాను. తెలుసుకోడానికి ప్రయత్నించారా? అని అడిగారు. ఆ అవకాశం మీరు యివ్వనిదే... ఆ అవకాశం యివ్వడానికే, కోరగానే మనయింటికి లంచ్‌కి వస్తున్నారనుకుంటాను."

"తన జీవితం గురించి తనే చెప్పుకుంటారా? అందులో అతను తూచి మాటాడే మనిషి అన్నారు."

"ఒక పని చేద్దాం. నలుగురం యేం అడగాలో కూడబలుక్కుందాం" అంటూ యీజంట, వాళ్ళ సంతానం రవి, సుజాతలు డైనింగు టేబిలుమీద నాలుగు కఫీకప్పులతో కూర్చున్నారు.

గోవిందరావు అన్నాడు "అతనిచేత యెంత హెచ్చు మాటాడించగలిగితే ఆ మాటల్లో ఆ రచయిత స్వరూపం బయటపడి పోతుంది. ఎవరేం అడుగుతారో ఆలోచించండి."

"తనుకథలెలా రాస్తారో చెప్పమందాం?" అంది సుజాత.

"ఎలా రాస్తారు, యెందుకు రాస్తారని అడిగే బదులు మిమ్మల్ని రాయడానికి ప్రభావితం చేసిందేమిటి అని అడుగుతాను" అన్నాడు రవి.

"అతని కథలు గుర్తున్నాయా?" అడిగింది అలివేలు.

"లేకేం? ఫలానా కథ రాయడానికి మిమ్మల్ని ప్రభావితం చేసిన ఘట్టం యేమైనా వుందా?" అని అడుగుతాను.

"ఇలా ఒక్కొక్క కథ యెలా రాసారని అడిగేబదులు, అసలు అతనిచేత రాయించే శక్తివిషయం అడగవచ్చుగా" అన్నాడు గోవిందరావు.

"శక్తి"

"అంటే?"

"ఇన్స్పిరేషన్.."

"అతను తాగుతాడా?"

"నాకు తెలీదు"

"సిగరెట్లు కాలుస్తాడా?"

"నేనున్న ఆ కొద్దిసేపు కాల్చలేదు.

ఏమో చాటుమాటుగా కాలుస్తారేమో?"

"ఇంకేదైనా వుంటుంటారా?" అలివేలు అడిగితే -

"మరి ఆయన అంత గొప్ప రచయిత కాడానికి అతనిచాటున, నీలాంటి అతిచక్కని స్త్రీ దాగుందేమో." అని గోవిందరావు చమత్కరించాక అడిగాడు.

"సరే మనం తెలుసుకోవలసిన ముఖ్య విషయం ఒకటుంది. అది అందరి మనుషులకు ముఖ్యం కదా? ఏమిటది?"

ముగ్గురూ మనిషొకటి చెప్తే

"కాదు. ఊపిరి. అతను రాయడానికి ఊపిరిపోస్తున్నదేదో తెలుసుకుంటే చాలు" అన్నాడు గోవిందరావు

పండ్రెండు కావస్తోంది ఈప్రత్యేక అతిథి నిరంజనమూర్తి యింకా రాలేదు.

"మీరు దగ్గరవుండి తీసుక రావలసింది" అని అలివేలు విసుగుపడితే-

'అతగాడు యెక్కడ ఒకచోట వుంటాడనుకున్నావా? ఆయన ప్రోగ్రాం మనకు చెప్తారా? నేనే వస్తానని యెడ్రసు తీసుకున్నాడు."

"మీరిచ్చిన కాగితం యెక్కడ పారేసారో?"

"నీకెందుకంత అనుమానం కలిగింది?"

"రచయితలకు మరుపు యెక్కువట కదండీ. వాళ్లు యేమాటాడుతారో, ఏం చేస్తుంటారో, యెందుకు నవ్వుతారో - వాళ్లకే తెలియవట కదా! ఇంట్లో కూర్చున్నా వీధిలో కొట్లాటను వూహిస్తారట కదా!"

"ఇవన్నీ నీకెవరు చెప్పారు?"

"రవి కాంచని చోటు కవి కాంచునని అంటారు కదామరి. కవిరవిలా, మండకపోతే రచనలు చెయ్యలేడంటారా? ఆయెండ-అదే - ఆకోపం - అతని వూపిరేమో?" అంది అలివేలు

"అలాఅని నీకోపం చూపిస్తున్నావ్!"

"పది గంటలకే వస్తానన్న పెద్దమనిషి పండ్రెండు దాటినా రాలేదు. వండినవన్నీ చల్లబడి పోయాయి. ఇంతకీ అతను వస్తాడంటారా?"

"ఆలస్యంగా రావటం గొప్ప వాళ్లకున్న ప్రత్యేకతలావుంది నాన్నగారూ" చమత్కరించాడు రవి.

విసుగు, కోపంగా మారకముందే యీప్రత్యే అతిథి ఒంటరిగా దిగబడ్డాడు.

"నానుంచి మీకూ భోజనం ఆలస్యమైంది" అంటూ సోఫామీద కూర్చున్నాడు. ఎంతో అట్టహాసంగా వుంటాడని రవి, సుజాతలు అనుకుంటే మామూలు మనిషిలా వున్నాడు. తెల్లని ఖద్దరుదుస్తులు వేసుకున్నాడు. కంటికి అద్దాలు. జుత్తు అక్కడక్కడ నెరసివుంది. కూర్చోగానే ఒక్కసారి ఆహాలంతా కలియజూశాడు. డ్రాయింగు, డైనింగు, యీహాలులోనే! చివరకు అతని దృష్టి డైనింగు టేబిలు, ఆచట్టు వున్న ఆకుర్చీలమీద కేంద్రీకరింపబడింది.

ఇంతలో గోవిందరావు "ఏం తీసుకుంటారు? హాట్ ఆర్ కోల్డు" అని ఫ్రిడ్జి తెరిచాడు.

"కోల్డు" అన్నాడు నిరంజన మూర్తి.

"అసలే ముట్టుకోరా?" అంది సుజాత.

నవ్వేసాడు.

"మీ సిగరెట్ యేబ్రాండ్?" అడిగాడు గోవిందరావు.

'అలవాటు లేదు" అన్నాడు.

"అయితే అంకుల్! అంత గొప్ప కథలు రాసారంటే - ఏదో ఒక ప్రేరణ వుండి వుంటుంది."

"ఆప్రేరణ-ఆవూపిరి పోసింది మిటి? చెప్పండి 'అంకుల్' అన్నాడు రవి.

నవ్వేసినా ఆటేబిలు వేపే అతని దృష్టి లగ్నమైంది.

"చెప్పరూ?" అని సుజాత మారాంచేస్తున్నట్లు అడిగింది.

"తన గురించి తనే చెప్పుకున్న రచయిత, వూపిరి సరిగ్గా పీల్చలేడని ఒక ఫ్రెంచి రచయిత అన్నాడు."

"మీవి అన్ని కథలు కెరటాల్లా వచ్చి పడుతున్నాయి కదా.. అందులోని పాత్రలన్నిటిలో మీరున్నారా?" అడిగాడు రవి.

"కెరటాలు సముద్రానివి. సముద్రం మాత్రం యెన్నడూ కెరటాలది కాదు అని ఆదిశంకరులు అద్వైతంలో చెప్పారుకదా!"

'ఎదుటి వాళ్లగురించి చెప్తున్నారు గానీ మీగురించి చెప్పడంలేదు అంకుల్' నిష్ఠూరాలాడింది సుజాత.

"రచయితలంతా ఒకేగూటి పక్షులంటారు!"

"మీగురించి తెలుసుకోడానికి యెటువంటి సంకేతాలు యివ్వటంలేదు."

"పోనీ భోజనం చేసాకైనా చెప్పండి - మీకు ఊపిరి పోసినదేదో...?" సుజాత విడిచి పెట్టలేదు.

అతను నవ్వి భోజనానికి లేచాడు. డైనింగు టేబిలు మీద గోవిందరావు మౌనంగా వున్నాడు. కారణం ప్రత్యేక అతిథి దృష్టి తిండిమీద లేదు. చుట్టూ కూర్చున్న వాళ్ల మీదనూ లేదు. ప్రాణంలేని ఆడైనింగు టేబిలు మీదవుంది. నాలుగుకాళ్ళు శిల్పాలు చెక్కిన బేలూరు ఆలయస్థంబాల్లా వున్నాయ్. బల్ల అంచుల్లో చెక్కిన చక్రాలు కోనార్క రథచక్రాల్లా కన్పిస్తున్నయ్. కుర్చీలు పూర్వపు సింహాసనాల్లా వున్నాయ్. తింటున్నా ఎడమచేతితో వాటిని తాకుతున్నాడు.

"అంకుల్...మాతో మాటాడకుండా, ప్రాణంలేని ఆటేబిలు, కుర్చీని తాకుతారేం?" అంది సుజాత కొంటెగా చూస్తూ -

"నేను ఆహృదయ స్పందన వింటున్నాను."

"ఎవరిది? అది తయారు చేసిన కార్పెంటరుదా?"

"వాడెవడో.. ఆర్టిస్టు అయ్యుంటాడు. రియల్ ఆర్టిస్ట్" అన్నాడు మూర్తి.

"వాడా? నాఫేక్టరీలో పనిచేస్తున్నాడండీ. అక్షరజ్ఞానం లేదు. కళఅంటే యేమిటి అనే వృత్తి బంధమువిషి. దానికి తోడు సరిగ్గా వినిచావలేడు" గోవిందరావు అనగానే నిరంజనమూర్తి కాస్త ముందుకు వంగి

"అతని గురించి యింకేమైనా తెలుసా?"

"వాడి పెళ్లాం వుందే - వాడిమీద పెద్ద పిడుగులా పడిపోతుంది పాపం! వాడు దానిచేత చీవాట్లు తినని రోజులేదు. మూతి పోట్లు తినని వారంలేదు."

నిశ్శబ్దం. ఈనలుగురూ తిండి నాపిన నిరంజనమూర్తి కళ్లవేపు చూసారు. అలా నిల్చోబడ్డ ఆకళ్లవేపు చూస్తూనే